# మౌర్య యుగమునాటి రైతాంగము

[గరిమెంచిలి తిరువాయి] ★ [మా ప్రత్యేక విలేకరి]

## ప్రభుత్వపు వ్యవసాయ కేంద్రములు

సీతాధ్యక్షుడు వ్యవసాయాధికారి. ఇతడు ప్రభుత్వపు భూములమీద అధిపతి. ధాన్యము, పుష్పములు, ఫలములు, కూరగాయలు, ఓషధులు, కందములు, క్షౌమలు (నారవస్తుతీగలు) కర్పాస (ప్రత్తి మొక్కలు) వీనికి సరియగు విత్తనములు స్వీకరించువాడు.

బానిసలు, కూలీలు, కఠినపనిని చేయు ఖైదీలచేత నితడు వ్యవసాయపనులు చేయించును. వ్యవసాయమునకు కావలసిన పనిముట్లు (నాగళ్లు, కాడ్లు, కొడవళ్లు, ఎద్దులు) ఇతడే సప్లయి చేయుచుండును.

మొదివాళ్లు ప్రకారం (ఆర్థసీతిక) కొందరికి భూములు ఇవ్వబడెను. రైతులే తమ విత్తనములు, ఆరకలు తెచ్చుకొంటారు. కేవలము శరీరకష్టముకే చేయగలవారికి 1/4 లేక 1/5 భాగము ఇవ్వబడుచుండెను.

## నీటితీరువలు

(హస్తప్రవర్తనము) కుండలతో నీరుతెచ్చి పోసిన పొలమునకు అయినపంటలో 1/5 వంతున్ను, (స్కంధప్రవర్తనం) ఎద్దులతో కపిలలద్వారా నీటితో కిన్నా 1/4 వంతున్ను, (స్రోతోయంత్ర ప్రవర్తనం) ఏటికాలువలనుండి నీరుపట్టుయినచో 1 వంతున్ను, నదులు, సరస్సులు, చెఱువులు, బావులనుండి నీరు ఉపయోగించినచో 1/4 వంతున్ను నీటితీరువ వసూలు చేయబడుచుండెను.

## భూమికొలతలు, సెటల్మెంట్లు, పన్నువిధములు, వసూళ్లు

వ్యవసాయపు భూమిని రజ్జుతో కొలుతురు, రజ్జు=10 దండములు=40 చేతులు 1 చేయి 54 అంగుళములు. ఒక్కొక్కరకము భూమికి వేర్వేరు కొలతలు ఉపయోగించుచుండిరి. సైనిక మకాములు, కొత్యఅడవులు, రస్తాలు, బావులు, సారంబోకులు వగైరాలు.

సర్వే సెటల్మెంటు ఖర్చులు భూస్వామిండే చెల్లించుచుండెను.

ఆదాయశాఖ: (1) సమాహర్తశాఖాధికారి (2) స్థానిక (3) గోప, అని చెప్పబడెడిది. రాష్ట్రము (జనపదం) 4 మండలములుగా విభజించి, ఒక్కొక్క స్థానికుని క్రిందనుండెను. గోపకుని అధీనములో 5 మొ॥ 10 గ్రామములుండెను.

ఉత్తమ, మధ్యమ, అధమములని 3 తరములుగా భూమి విభజింపబడుచుండెను.

నిబంధనలు (వారీలెక్కలు) తయారుచేసి, పరిహారిక, ఆయుధీయ, హిరణ్య, కూప్య, విష్టి, కర ప్రతికరములని లెకవారి లెక్కలు తయారు చేయబడుచుండెను.

గ్రామములు సామాన్యముగా ఇవ్విధముగ తయారుచేయుటయే గాక, ప్రతిగ్రామమును ప్రత్యేకముగా నిబంధనలు కలిగియుండినది.

ప్రతిగ్రామముయొక్క అర్థికరహస్యములను, అచటనుండి రాగల ఆదాయములను సంపూర్ణమైన వివరములను గవర్నమెంటు హస్తగతమైయుండెను.

ఇంతేగాక ప్రతిపల్లె గ్రామాధికారియైన గోపుడు ఈక్రింది వివరములపట్టిక తయారుచేయుచుండెను.

1. గ్రామ పరిహద్దులను నిర్ణయించవలెను, క్షేత్రములు కొలిచి, వానిని వివరముగ వ్రాయవలెను. (1) వ్యవసాయార్హమైనదా, (2) సారంలోకా, (3) ఉత్తమమైనదా, (4) మాగాణియా (కేదార) (5) తోటయా (ఆరామ) (6) పండ్లతోటయా (7) చెఱుకుతోట (వట) వంటచెఱుకు అడవియా (8) ఇండ్లుగలప్రదేశమా (వాస్తు) (9) పూజవృక్షములు (చైత్య) (10) దేవళములు (11) నీటిపారుదల వసతులు (సేతు) (12) స్మశానములు (13) సత్రములు (14) చలిపేంద్రలు (15) తీర్థయాత్రాస్థలములు (16) పశ్చికబయళ్లు (17) రస్తా ప్రదేశములు

ప్రతిస్థలము పరిహద్దులు వివరించి, విస్తీర్ణము తెలుపుచు, రోడ్లు, అడవులు విస్తీర్ణమును చూపుచు, దానవిక్రయాల మార్పులు, తెలుపుచు, వ్యవసాయమునకుగా పెట్టుబడిపెట్టిన సొమ్మును గవర్నమెంటు ఇచ్చే రెమిషనులును ప్రత్యేక రిజిస్టరులలో కనబడుచుండును.

ఇండ్లజనాభాలుకూడా గ్రామగ్రామానికి ఈ విధముగ గలవు.

ప్రతి ఇంటినెంబరు, దానికి పన్ను విధింపబడెనా, లేదా ప్రతియింటిలోని వివరములు బ్రాహ్మణు లెందరు, క్షత్రియులెందరు, వైశ్యులు, శూద్రులు, కర్షకులసంఖ్య గోరక్షకసంఖ్య వైదేహికులు, వర్తకులు, చనివాండ్రు కర్మకారులు, చేర్చబడుచుండెను.

మనుష్యులసంఖ్య, పశువులు వగైరా, గవర్నమెంటుకు ప్రతియింటినుండి వచ్చు ఆదాయము వివరములు:—

గోత్రము, కాయకష్టము, పన్నులు, జాల్మ్యాలు.

ప్రతియింటి స్త్రీలు, పురుషులు, బిడ్డలు, పని చేయగలవారు.

ప్రతియింటి ఆచారములు గ్రామఆచారములు

ప్రతియింటి ఆదాయవ్యయములు.

ఈలాటి లెక్కలవల్ల గ్రామజీవనము గవర్నమెంటుకు సులభముగనుండినది. గ్రామాధికార్ల లెక్కలే గాకుండా స్థానికాధికారివద్దనూడా ఇట్టిలెక్కలుండెవి.

ఆదాయశాఖామంత్రి దేశమంతటను ఇన్స్పెక్టర్లపంపి లెక్కలు తనిఖీ చేయించుచుండెను. కొందరు ఇన్స్పెక్టర్లు వస్తుసామగ్రి, ప్రభుత్వపు ఆదాయము పరిశీలించుచుండిరి. మరికొందరు భూమి నీటిమీదవచ్చు దిగుమతి సుంకములు, సేటుపన్ను, రోడ్లుపెన్ను, బండ్లపెన్ను, సైనిక పెన్ను, పడవలచార్జీలు, వర్తకుల ఆదాయము గవర్నమెంటుస్థలములలో నుంచబడ్డందుకు బాడుగలు వగైరాలు, మారువేషములతో సన్యాసులుగా గూఢచారులు తిరుగుచూ, రైతాంగము, పశువుల కాపులు, వర్తకులు, గవర్నమెంటు ఉద్యోగులపైన పరిశీలించుచుండిరి. వీరుగాక దివిన్యూకమీషనర్లు (ప్రదేష్టములు) క్రింది నౌకర్లపై తనిఖీ చేయుచుండిరి.

వ్యవసాయములోని రాజభాగము 'బలి' యన బడెను. దీనిని వివిధములుగ నిర్ణయించబడెను. వసిష్ఠ, విష్ణుపురాణములలో 1/6 వంతునను, గౌతముడు 1/6, 1/8, 1/10, అని, భూమి తరమును బట్టి నిర్ణయించెను. మను 1/10 బదులు 1/12 గా నిర్ణయించినాడు. మహాభారతములో ఈ బలిని 1/6 గా స్పష్టీకరించెను.

## పెన్నులు

వ్యవసాయము మీదగాక ఇతరపన్నులు. నదులలోనీను వాడుకొన్నందుకు, చేపలు పట్టినందుకు పన్ను, ఎండుగడ్డి, అడవులు, తిప్పలుమీద పనిష్టుడును, కందములు, ఫలములు, పుష్పములు, ఓషధులు, తేనె, తినుబండములు, పచ్చిక, వంట సరుకులమీదపన్నును, ప్రజల పశుధనములలోను రొక్కము, వస్త్రములమీద 1/50 వంతు రాజుకు హక్కుండెను. విష్ణుపురాణమున మాంసము, తేనె, నెయ్యి, ఓషధులు, వాసనద్రవ్యములు, పుష్పములు, కందమూలములు, ఫలములు, కొయ్య ఆకులు, తోళ్లు, మట్టిపాత్రలు, రాతిపాత్రలు, వగైరాలమీద పన్ను విధింపబడెను. వానివల్ల ప్రతి గ్రామమునందు ఎన్నివిధములైన చేతిపనులును, పరిశ్రమలును ఉండినవో మనకు తెలియగలదు. రొఖముమూటచేత (హిరణ్య) వస్తురూపకముగానే గాక ధనరూపముగను రాజభాగము వసూలు చేయబడుచుండెను.



" భక్తిమాలలో " వెంకటగిరి.





కేసరి కుటీరం లిమిటెడ్ - మద్రాసు

కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥ జిల్లా

స్కూలు

పుస్తకాలు

హైస్కూళ్లకు - ఎలిమెంటరి స్కూళ్లకు - అన్ని స్కూళ్లకు ప్రతిపుస్తకం ఇక్కడ దొరకుతుంది. ధరలు తక్కువ. అయ్యవార్లకు కమీషన్ లిబరల్ గా యివ్వబడును—

జయప్రభాత్ కంపెనీ,
బుక్ సెల్లర్సు,
(పొత్తూరు లక్ష్మయ్య అంగడిప్రక్క)
బజారు — నెల్లూరు.

పక్షవాతమునకు-

ఎంతకాలంనుంచి ఉన్నా సరే!
ఎంత తీవ్రంగా ఉండినా సరే!
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే!
ఈమందు వాడిన అమోఘంగా పని చేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈక్రూర వ్యాధినుండి విముక్తులుగండి.

వారం మందు 5—0—0

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు

## తానొకటి తలచిన దైవమొకటి తలచును.

సామ్రాజ్యవాదులు సామ్యవాదమును నిర్మూలించ ప్రయత్నించిరి. బూర్జువాలు తమ పెత్తనాన్ని, లాభాలను వదలుకోజాలక సామ్యవాదమును కూడదనిరి. సమయమునకై పెట్టుకొనియుండిరి. ఫాసిస్టు సామ్రాజ్యవాదుల విజృంభించి విశృంఖల లక్ష్యమున పరరాజ్యాక్రమణ మొనరించిరి. మూడవ దఫా సామ్యవాదులు తమ మైత్రిని తెలియజేసినారు. కానీ సామ్రాజ్యవాదులు, బూర్జువాలు వేరుగ భావించిరి. ఆనాడు — ఫాసిస్టులు సామ్యవాదమును మట్టుపెట్టగలరనియు, తాము చేయు పని సంఘమునకే చేయుదురనియు, తమ రాజ్యాలు బాగుగా సాగుననియు తలంచిరి. ప్రజాస్వామ్య ప్రభుత్వముల నిర్మూలించ చిరచిరలాడు ఫాసిస్టులు, నీతినియమాలులేని నాజీలు, ప్రాంకో సేనానికి సాయమొనర్చుచున్నను, సామ్రాజ్యవాదులు మిన్నకయుండిరి. జపాను మంచూరియాను గలిపించింది. ఇటలీ అబిసీనియాను యాక్రమించింది. జర్మనీ 13 రాజ్యాల నాక్రమించింది. ఇటు ఇంగ్లాండుపై దాడి — అటు రష్యాపై దండయాత్ర. ఈనాడు నాజీ ఫాసిస్టు భూతాలు విజృంభించి విశృంఖలత్వమున అన్యరాజ్యాక్రమణ తృష్ణాతురులై పటాటోపంగా పరుగులెత్తుచున్నారంటే ఆనాడు బూర్జువాలు జూపిన చులకనభావమేనని గుర్తించక తప్పదు. 1935 సం॥ లో సామ్యవాదులు చెప్పిన కర్తవ్యం ఈనాడు ఫలించింది. ఆనాడే ఫాసిస్టు పిశాచాల నెదుర్కొనటానికి సమాయత్తమయియుంటే యీనాటి రక్తపాతానికి తావు లేకుండా ఉండేది? సామ్యవాదులను పట్టుకొని లోలోన బూర్జువాలు సాగించిన వారి కేరాలే యీనాడు ఫాసిస్టు పాశాలలో పడవలసివచ్చింది. రక్తపాతాని కొడిగట్టవలసివచ్చింది. గోటు బోవునది గొడ్డండ్రకు ఏరుగు తెరిగినది. "తానొకటి తలచిన దైవమొకటి దలచు"

నన్నట్లు ప్రజాస్వామిక ప్రభుత్వాల ధ్యేయమిట్టి యీ భావతరంగాలలో మేలుకొన్నాలన్న సామ్రాజ్యవాదులు మారినట్టులతో సంధికీయుట మంచిదంటే అనాడే మంచి మార్గముంటే యుండెదని రుజువు జరిగేటందుకే? "కరేజనేకులున్నా మొదటిది" యుద్ధం తర్వాతనైనా బ్రిటీషు రాజనీతిజ్ఞులు హిందూదేశ వాసుల సహాయమును వాంఛిస్తే హిందూదేశమునకు స్వాతంత్ర్యం నొసంగుటయే శ్రేయము. బంధనమును తెంపి, కారాగారముల విర్పంధించియుంచిన నాయకుల విడిపించినట్లయిన తమకు కావలసిన సహాయమును పరిపూర్ణముగనో, ప్రత్యేకముగనో పొందగలరు. ఫాసిస్టుభూతాల నిట్లా మట్టుపెట్టుటకెందు భారతీయుల మతభేదములు గమనించి త్వరలో భారతీయులకు స్వాతంత్ర్యమిచ్చుటకే సంసిద్ధులగుదురని నమ్ముచున్నాము.

పిల్లా వెంకటనారాయణరెడ్డి,
మునసబ్ రెడ్డిపల్లె.

---

## గొంతెమ్మ

ప్రొఫెసర్ అంజద్ గారు

శా॥ నీకున్ మాకును కోడెగాడనుచు ము
 న్నే చెప్పి యొప్పింపగా
పాకిస్థాన విధానదక్షిత జగ
 త్ప్రఖ్యాత ధుర్యుండు, క
ర్నాకన్ నాయకులందు మేటియగు జి
 న్నా సాహెబున్ గూడికే
నీకున్ మన్ననగల్గలేదు, యిటు లేనిం
 కేల గొంతెమ్మకో॥

మ॥ కులగోత్రమ్ములు తల్లిదండ్రులును నీ
 కుంగల్గినన్ చెప్పవే
అలనా! నీనరివానిగన్గొనుము స
 ల్లాపంబులన్ జేయగా
వలదేనిన్; మముబోంట్లనేల వలపిం
 పన్ జేయగా జూతువా
వల మాకుంగిలేదద్రాక్షాసీయుము సుమీ!
 పంతాన గొంతెమ్మకో॥

---



"అపవాదు"లో బాలామణి.


## ఉబ్బసానికి

ఋషి ప్రసాదము

అనేక సంవత్సరముల సేవాశ్రమ ఫలితంగా యీగోదాయి చిట్కా ప్రాప్తించినది. యీదివ్యౌషధము సేవించిన ఉబ్బసము, దగ్గు, శ్వాసకాస మొదలగు జబ్బులు నిర్మూలనమైనవి నివారణగును. ఈ ననుమూలికల గుణం ఆశ్చర్యమును కలిగిస్తుంది. మందును సేవించిన పూటనుండే రోగికి హాయిని చేకూరుస్తుంది. అధినా మందువల్ల గుణంలేదని నిరూపిస్తే తక్షణం రు 100 అపరాధంగా ఇచ్చుకుంటాం. జబ్బు 15 రోజుల్లో పూర్తిగా నెమ్మదిస్తుంది. 15 రోజులకు వచ్చే మందుక్రయం రు 2—0—0 లు.

ఆత్మానందాశ్రమం,
బుచ్చిరెడ్డిపాళెం - (వయా) : నెల్లూరు.



భాస్కరావారి

# భక్తిమాల

(తెలుగు)

కథ
భక్తిని దయానికి
కరదీపిక వంటిది.

మీ హృదయాన్ని
కరిగించే
మానవ జీవిత నాటకం.



నటకులు :
అద్దంకి - భానుమతి
డైరెక్టరు :
హరిభాయ్ ఆర్. దేశాయ్.
B. A., M. P. E. (U. S. A.)

విడుదల
సెప్టెంబరు 3

ఆంధ్రదేశ ప్రధాన కేంద్రాలు 9

| | |
|---|---|
| బెజవాడ | సికిందరాబాదు |
| రాజమండ్రి | విశాఖపట్నం |
| కాకినాడ | మచిలీపట్నం |
| గుంటూరు | నెల్లూరు |

విజయనగరం

★

కస్తూరి వారి

★

అపవాదు

మానవ మనస్తత్వాలను మనోహరంగా చిత్రించే అపూర్వ చిత్రమే



ప్రొడక్షన్ :
సెంట్రల్ స్టూడియోస్
కోయంబత్తూరు

డైరెక్టరు :
జి. రామబ్రహ్మం

మ్యూజిక్ :
బి. యన్. ఆర్.

తారాగణం :

రాజ్యం * బాలసరస్వతి * ప్రకాశరావు * రఘురామయ్య * పూర్ణిమ * సరసీరుహం * బాలామణి * రాఘవన్ * శేషగిరి * వరలక్ష్మి

విడుదల అక్టోబరు

For Bookings apply to:—

**SARASWATHI TALKIES Ltd.,**

*Head Office :* BEZWADA.

*Branch :* Gandhinagar, BANGALORE CITY.

## స్టుడియో వార్తలు

### దేవత

బెంగుళూరు సాగర్ టాకీసులో కూడా జూలై నెల 14 వ తేదీ విడుదల చేశారు. మద్రాసులో ఆకర్షిస్తున్నట్లు బెంగుళూరులో కూడా ప్రజల్ని బాగా ఆకర్షిస్తుందని టాక్.

★

### నారదసంసారం

గజపతి పిక్చర్సువారి 'నారదసంసారం' షూటింగు జరుగుతున్నట్టుగా వుంది. ఈచిత్రంలో శ్రీమతి పుష్పవల్లి నటిస్తుంది. లక్ష్మీరాజ్యాన్ని కూడా బుక్ చేసినట్టు తెలుస్తూంది. ఈ సంసారపు డిస్ట్రిబ్యూషన్ వై. వి. రావుగారి జగదీశ్ ఫిలిమ్సువారిదట. బిజీ సలక్షణంగానే నడుస్తుంది.

★

వాహినీపిక్చర్సువారి 'చంద్రహాస' డిస్ట్రిబ్యూషన్ అంతా రామానుజంశెట్టిగారు నిర్వహించేలా వుంది. ప్రతిభావారి 'పార్వతి' మైసూరు రాష్ట్రపు డిస్ట్రిబ్యూషన్ దాతేమునిశాన్నారట. ఈచిత్రం అంతా పూర్తి అయినట్టే.

★

### వై. వి. రావు

'మళ్లీపెళ్లి' 'విశ్వమోహిని' చిత్రకారుడు వై. వి. రావుగారు యీసారి పౌరాణిక హాస్యచిత్రాన్ని తీస్తాడట. నిజంగా ఆంధ్రదేశం వీరిచిత్రాల కోసం ఎదురుచూస్తూంది.

★

### జీవన్ముక్తి

జెమ్నిపిక్చర్సువారి తెలుగుచిత్రం జీవన్ముక్తి చాలాభాగం తయారైంది. కవి: బలిజేపల్లి. నటకులు: లంకాసత్యం, సూరిబాబు, విశ్వం, డాక్టరు శివరామకృష్ణరావు, జి. వి. యస్. శర్మ (నెల్లూరు) రాజరత్నం, కమలకుమారి ప్రభృతులు. డైరెక్టరు నీలకంఠంపిళ్లె; అసిస్టెంటు గంగా సత్యం, సంగీతం రాజేశ్వరరావుగారలు.

★

### హరవిలాసం

మధ్యభాగంలో డైరెక్టరు కొచ్చుగ్గిళోట మరణించాడు. తోడిభాగస్తులు మంచిగం స్టుడియోవారు జీతాలుయిస్తామని ఆక్టర్లనంతా రప్పించి పనిపూర్తి చేయించుకొని సరిగ్గా జీతాలుయివ్వకనే ఆక్టర్లను బెదిరించి కలీక్ లెటరుమీద చేవ్రాళ్లు పెట్టించుకొని వెళ్లగొట్టారట. మొత్తానికి తమ్ములు తప్పించుకొని హైటబుక్కారన్నమాట. ఏమిటీ మోసకుదనం?

---

## వయసొచ్చిన పిల్ల

అన్నగారికయినా అల్లంతదూరంలో వుండాలని పెద్దల హితవు. ఈనాటి యువజనులకయితే లఘువుగా తోచవచ్చునుకాని, ఇది చాలా గాఢమయిన అంతరార్థంగల వాక్యం. దీన్ని పాటించక, పడరానిపాట్లు పడ్డవారిలో కమల ఒక ప్రత్యక్ష నిదర్శనం.

ఆమె చనువూ, ఆ కలుపుగోలుతనమూ, సరాసరి పురుషులతో కలిసిమెలిసి మెలగడమూ— ఈ నాగరకతా లక్షణాలన్నీ నిజానికి ఎవ్వరికయినా, ముచ్చట గొల్పకమానవు.

లోకు లనుకుంటే అనుకోనీ — ఆమెలో ఎట్టి పాప చింతనమూ లేదని ఆమె అంతరాత్మకు తెలుసు. అదీమాతోనే ఆమెకు కామరాజుతోడి పరిచయం చిరకాలం వర్థిల్లింది. కాని, కలకాలం నిలిచిందికాదు.

అనుమానానికి ఇసుమంత అవకాశం కలగ్గానే ఎప్పుడెప్పుడా అని పొంచివున్న వాడు సంఘం ఆమెను అష్టకష్టాలు పెట్టి, అపవాదులు వేసి అణచివేయటానికి లంఘించింది.

ఎన్ని కష్టాలురానీ—నిష్కళంక హృదయ, అమాయికయైన కమలను పరమేశ్వరుడే కాపాడినాడు. ఎట్లా?—చూడండి, సారధి రామబ్రహ్మంగారు డైరెక్టు చేసిన కస్తూరి ఫిలిమ్సు 'అపవాదు.'

---

Printer Publisher and Editor: N. V. RAMANAIDU, Zamin Ryot Power Press, 168 Dandumari St, Nellore.